హండ్రెడ్‌తో జతకట్టిన శ్రీకాంత్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: భారత బ్యాడ్మింటన్ స్టార్ కిడాంబి శ్రీకాంత్ తిరిగి పుంజుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. గత కొన్నేండ్లుగా ఫామ్‌లేమికి తోడు గాయాలతో సతమతమవుతున్న శ్రీకాంత్.. ప్రముఖ క్రీడా ఉత్పత్తుల సంస్థ హండ్రెడ్‌తో తాజాగా జతకట్టాడు. శుక్రవారం స్థానిక హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు అంశాలపై మాట్లాడుతూ 'హండ్రెడ్‌తో భాగస్వామ్యం ఏర్పర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని, మరింత ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు, ఆటపై నాకున్న అంకితభావానికి ఇది ఉదాహరణగా నిలుస్తున్నదన్నారు. ఈ కలయికతో భవిష్యత్ తరం భారత బ్యాడ్మింటన్ ప్లేయర్లను ప్రేరేపించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం' అని అన్నాడు. రానున్న ఇండోనేషియా మాస్టర్స్ టోర్నీలో తాను బరిలోకి దిగుతున్నట్లు శ్రీకాంత్ ప్రకటించాడు. హండ్రెడ్ ఇండియా డైరెక్టర్ విశాల్ జైన్ పాల్గొన్నారు.

నకిలీ ఇన్సూరెన్స్ ముఠా గుట్టురట్టు

శంషాబాద్ రూరల్, జనవరి 17 : నకిలీ ఇన్సూరెన్స్ ముఠాను శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు గుట్టురట్టు చేసిన సంఘటన శుక్రవారం శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఆర్‌జీఐఏ సీఐ బాలరాజు తెలిపిన ప్రకారం.. శంషాబాద్ పట్టణంలో నకిలీ ఇన్సూరెన్స్ చేయిస్తున్నట్లు ఎస్‌వోటీ పోలీసులకు రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన ఎస్‌వోటీ పోలీసులు శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని ఆర్బీనగర్ కాలనీకి చెందిన ఆర్టీఏ ఏజెంట్ శ్రావణ్‌గౌడ్, షాబాద్ మండలం సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన శివకుమార్‌తోపాటు హైదరాబాద్ నగరంలోని బహదూర్‌పూర ప్రాంతానికి చెందిన షఫి మరో 15 మంది ఏజెంట్లను నియమించుకొని నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలు తయారు చేసి వాహనదారులకు అంటగడుతున్నట్లు గుర్తించి వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మిగితా 15 మంది పరారీలో ఉన్నట్లు వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

సిలిండర్ వాల్వ్‌లో డ్రగ్స్

ఆన్‌లైన్ రైడ్ సర్వీస్‌ల ద్వారా సరఫరా

రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు డ్రగ్ స్మగ్లర్ల అరెస్ట్

వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జనవరి 17(నమస్తే తెలంగాణ): గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లో డ్రగ్స్ దాచి ఆన్‌లైన్ ట్రాన్స్‌పోర్టు సర్వీస్‌ల ద్వారా వాటిని సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాను రాచకొండ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. రాజస్థాన్, జోదాపూర్‌కు చెందిన మహేశ్ సరన్ గ్యాస్ రిపేర్ వర్క్స్ పనులు చేసుకుంటూ హైదరాబాద్ నేరేడ్‌మెట్‌లోని సైనిక్‌నగర్‌లో నివాసముంటున్నాడు. అతడికి రాజస్థాన్‌కు చెందిన డ్రగ్ పెడ్లర్ సముద్దీన్‌తో పరిచయం ఉంది. ఈ నేపథ్యంలో రాజస్థాన్‌లో డ్రగ్స్ కొని హైదరాబాద్‌లో వాటిని విక్రయించాలని ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగా 200 గ్రాముల హెరాయిన్‌ను లక్ష రూపాయలకు సముద్దీన్ వద్ద నుంచి కొనుగోలు చేసి, ఈనెల 10వ తేదీన హైదరాబాద్‌కు వచ్చాడు. నేరేడ్‌మెట్‌లో నివాసముంటూ గ్యాస్ మెకానిక్‌గా పనిచేస్తున్న తన స్వస్థలానికి చెందిన స్నేహితుడు మహిపాల్‌కు ఈ విషయం చెప్పాడు. 200 గ్రాముల హెరాయిన్ ద్వారా ఎలాగైనా రూ.20లక్షలు సంపాదించాలని ఇద్దరు ప్లాన్ చేశారు. వీరికి మహేశ్ పోర్టర్, ర్యాపిడో, ఉబర్‌లలో పనిచేసిన అనుభవం ఉన్నది. దీంతో హెరాయిన్‌ను చిన్న చిన్న ప్యాకెట్లలో నింపి అవసరమైన వారికి ఆన్‌లైన్ రైడింగ్ సర్వీస్‌ల ద్వారా సరఫరా చేస్తున్నారు. దీనికి తోడు ఇద్దరు గ్యాస్ మెకానిక్‌లు కావడంతో కొత్తగా ఆలోచించి, గ్యాస్ స్టౌవ్‌కు ఉండే వాల్వ్‌ను ఓపెన్ చేసి దాని మధ్యలో హెరాయిన్ ప్యాకెట్లు ఫిక్స్ చేసి తిరిగి కవర్‌ను సీల్డ్ చేస్తారు. కస్టమర్లకు పంపించే సమయంలో వారి అడ్రస్‌కు గ్యాస్ వాల్వ్‌ను సరఫరా చేస్తారు.. ఎవరికీ దీనిపై అనుమానం రాకుండా కొత్త పంథాలో ఈ స్మగ్లింగ్ చేస్తున్నారు. పేమెంట్స్ కూడా జీపే, ఫోన్‌పేలలో తీసుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ ఎల్బీనగర్ డీసీపీ మురళీధర్ నేతృత్వంలోని బృందం ఈ ముఠాను పట్టుకున్నది. విచారణలో పీకే గోటెమ్ అలియాస్ ప్రకాశ్, సురేశ్ అలియాస్ మనీష్ భిష్ణో, వినోద్ అలియాస్ సోపు భిష్ణో, బజరంగ్, మహేశ్, ముకేశ్‌కుమార్ తదితరులకు సరఫరా చేసినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మహేశ్, మహిపాల్‌లను అరెస్ట్ చేసి ప్రధాన ఈ ముఠాలోని మరింత మంది కోసం గాలిస్తున్నామన్నారు. నిందితుల వద్ద నుంచి 190 గ్రాముల హెరాయిన్, రెండు బైక్‌లు, వేయింగ్ మిషన్లు తదితర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.23లక్షల వరకు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఓటీ పోలీసులను సీపీ అభినందించారు. డ్రగ్స్ దందాలు చేసే వారు కొత్త కొత్త పంథాలో తమ దందాను చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వాటిపై నిఘా పెట్టి ఎప్పటికప్పుడు ఛేదిస్తున్నామని సీపీ తెలిపారు. 2024వ సంవత్సరంలో రూ.88.34 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేసినట్లు సీపీ వెల్లడించారు.

కూకట్‌పల్లి జాతీయ రహదారిపై తనిఖీల్లో ఎంవీఐ శ్రీనుబాబు

నాలుగు ట్రావెల్ బస్సులపై కేసు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17: నిబంధనలకు విరుద్ధంగా గూడ్స్ సరుకులను తీసుకువచ్చిన నాలుగు ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ ముంబై జాతీయ రహదారిపై ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక వాహనాల్లో తీసుకురావాల్సిన ఎలక్ట్రానిక్స్, ఇతర వస్తువులను ట్రావెల్స్ బస్సుల్లో తీసుకరావడం నిబంధనల ప్రకారం నేరమని, నిబంధనలు అతిక్రమించిన బస్సులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీఏ సిబ్బంది ఉన్నారు.

ప్రేమ వ్యవహారంలో.. యువకుడి ఇంటిపై పెట్రోల్ తో దాడి

గాంధీలో చికిత్స పొందుతూ యువకుడి తండ్రి మృతి

ప్రకాశ్(ఫైల్)

మల్కాజిగిరి, జనవరి 17: ప్రేమ వ్యవహారంలో ఓ యువకుడి ఇంటిపై యువతి బంధువులు పెట్రోల్‌తో దాడి చేసిన సంఘటనలో చికిత్స పొందుతూ యువకుడి తండ్రి ప్రకాశ్ మృతి చెందాడు. అల్వాల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం... అల్వాల్‌కు చెందిన ప్రకాశ్ జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగంలో పని చేస్తున్నాడు. అతని కుమారుడు ప్రదీప్ స్థానికంగా ఉంటున్న ఓ యువతిని ప్రేమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. మంగళవారం రాత్రి పథకం ప్రకారం.. యువతి కుటుంబస భ్యులు యువకుడి ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో ఇంట్లో ఉన్న ప్రదీప్ తండ్రి ప్రకాశ్, తల్లి హేమలతలు మంటల్లో చిక్కుకున్నారు. తీవ్ర గాయాలైన ప్రకాశ్‌ను చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రకాశ్ మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

షేక్‌పేట ఆకాష్ భవనంలో అగ్నిప్రమాదం

బంజారాహిల్స్, జనవరి 17: షేక్‌పేట ప్రధాన రహదారిపై ఉన్న భవనంలో అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట ప్రధాన రహదారిపై ఉన్న డ్యూక్ ఎవెన్యూ బిల్డింగ్‌లోని 2వ ఫ్లోర్‌లో ఆకాష్ ఇనిస్టిట్యూట్ పేరుతో ఓ సంస్థ కొనసాగుతున్నది. అదే భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మొదటి ఫ్లోర్‌లో రిలయన్స్ ట్రెండ్స్ స్టోర్ ఉన్నది. కాగా, శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో ఆకాష్ ఇనిస్టిట్యూట్ భవనంలో మంటలు చెలరేగినట్లు సీసీ కెమెరాల్లో గుర్తించిన కార్పొరేట్ ఆఫీసు సిబ్బంది బ్రాంచి మేనేజర్ శ్రీధర్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న శ్రీధర్ ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. అప్పటికే ఆఫీసులో ఉన్న ఏసీలు, ల్యాప్‌టాప్స్, ప్రింటర్స్, ఇతర సామగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయి. శ్రీధర్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

షేక్‌పేట్‌లో జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

ప్రమాదాల నివారణకు ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్

సిటీబ్యూరో, జనవరి 17(నమస్తే తెలంగాణ): ప్రమాదాలు జరిగిన వెంటనే ఆ సమాచారం క్షణాల్లో హైడ్రాకు చేరేలా టెక్నాలజీ అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. తెల్లవారుజామున పాత ముంబై హైవే వద్ద షేక్‌పేట ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగిన డ్యూక్స్ ఎవెన్యూ భవనాన్ని రంగనాథ్ సందర్శించి అగ్ని ప్రమాద ప్రభావం ఎక్కువగా ఉన్న రెండో అంతస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదానికి గల కారణాలను హైడ్రా డీఆర్ఎఫ్ బృందం, ఫైర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవన యజమానులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఆధునిక పద్ధతులను వినియోగించుకోవాలని, భవనంలో ఫైర్ అలారమ్ వ్యవస్థ ఉంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచించారు. అగ్ని ప్రమాదానికి కారణాలను తెలుసుకునేందుకు భవనంలో సీసీ పుటేజీని పరిశీలించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

నా భార్య ఆత్మహత్యకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

సెల్ఫీ వీడియోలో పేర్కొన్నా చర్యలు తీసుకోరా..!

విచారణలో పంజాగుట్ట పోలీసుల ఆలసత్వంపై బాధితుల ఆవేదన

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ప్రభు

ఖైరతాబాద్, జనవరి 17: తన భార్య ఆత్మహత్య చేసుకునే ముందు సెల్ఫీ వీడియోలో బాధ్యుల పేర్లు స్పష్టంగా చెప్పినా పోలీసులు చర్యలు తీసుకోవడంలేదని సినీ జర్నలిస్టు ప్రభు వాపోయారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కుమార్తెతో కలిసి వివరాలు వెల్లడించారు. ఈనెల 2వ తేదీన తన భార్య దుర్గామాధవి కన్పించకుండా పోయిందని, అదేరోజు సాయంత్రం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. 3వ తేదీన తన భార్య మృతదేహాన్ని మాదాపూర్ పోలీసులు గుర్తించి ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారన్నారు. ఆ విషయం వెంటనే తమ దృష్టికి తీసుకురాలేదన్నారు. 4న పంజాగుట్ట పోలీసులను అడిగితే మృతదేహం లభించినట్లు తెలిపారన్నారు. ఫలితంగా తన భార్య మృతదేహం మార్చురీలో మూడు రోజులపాటు అనాథ శవంగా ఉందన్నారు. పంజాగుట్ట, మాదాపూర్ పోలీసుల మధ్య సమన్వయం లోపం వల్లే తమకు ఆలస్యంగా సమాచారం తెలిసిందన్నారు. మృతురాలు సుసైడ్ నోట్(సెల్ఫీ వీడియో)లో స్పష్టంగా తన ఆత్మహత్యకు రక్తసంబంధీకులే కారణమని చెప్పినా.. ఇంత వరకు వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, ఘటన జరిగి సుమారు 15రోజులు గడుస్తున్నా ఇంకా లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నామని పోలీసులు చెప్పడం బాధాకరమన్నారు.

దుర్గంచెరువు చుట్టూ సీసీ కెమెరాలు పనిచేయడం లేదు

తన భార్య ఈనెల 2వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్తూ.. ఆటో ఎక్కిన దృశ్యాలు సీసీ పుటేజీలో ఉన్నాయని, కానీ దుర్గంచెరువు వద్ద సీసీ పుటేజీల కోసం పోలీసులకు విజ్ఞప్తి చేయగా, చెరువు చుట్టూ ఉన్న 60 సీసీ కెమెరాల్లో 30 వరకు పనిచేయడం లేదని చెప్పారన్నారు. ఫలితంగా తన భార్య ఆత్మహత్య చేసుకుందా? ఎవరైనా తోసివేశారా? ఇంకేమైనా జరిగిందా? అనేది మిస్టరీగా ఉండిపోయిందన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి తన భార్య సుసైడ్ నోట్‌లో పేర్కొన్న వ్యక్తులపై విచారణ జరిపి కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

సినిమాల్లో చాన్స్ అంటూ లైంగిక దాడి

అసిస్టెంట్ డైరెక్టర్‌పై కేసు

బంజారాహిల్స్,జనవరి 17: సినిమాల్లో అవకాశం ఇప్పిస్తా.. ఆడిషన్స్ కోసం రావాలి అంటూ..వివాహితను నమ్మించి లైంగిక దాడికి పాల్పడిన అసిస్టెంట్ డైరెక్టర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన వివాహిత(32)కు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. భర్తతో విడిపోయి మూడేండ్ల కిందట నగరానికి వచ్చి మణికొండలో బంధువుల ఇంట్లో ఉండేది. ఇటీవల అమీర్‌పేటలోని ఓ హాస్టల్‌లో చేరిన ఆమె 15 రోజుల కిందట షూటింగ్స్‌లో హాస్ కీపింగ్ పనికి వచ్చింది. సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్‌గా చేయాలని ఆసక్తి ఉండటాన్ని గమనించిన కాటేకొండ రాజు(36)అనే అసిస్టెంట్ డైరెక్టర్ ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. మూడు రోజుల కిందట సినిమా ఆడిషన్స్ ఉన్నాయంటూ కృష్ణానగర్‌లోని హెవెన్ హోటల్‌కు ఆమెను పిలిపించాడు. మొదటి రోజు ఫొటోషూట్ చేసి రకరకాల ఫొటోలు తీసిన రాజు.. మరుసటి రోజు రావాలని చెప్పాడు. రెండో రోజు గదికి వెళ్లగా ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితురాలు శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, బీఎన్ఎస్ 64,79,115, 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 17:రోడ్డు ప్రమాదంలో తల్లి, మూడేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. అజీమ్, రుక్సానాబేగం(29) భార్యభర్తలు. వీరికి కూతురు శిఫా బేగం(3), కుమారుడు ముజమిల్ సంతానం. బుధవారం రాత్రి 11గంటల సమయంలో అజీమ్ తన ద్విచక్ర వాహనంపై భార్య, ఇద్దరు పిల్లలను తీసుకొని లంగర్‌హౌస్ నుంచి మైలార్‌దేవ్‌పల్లి మీదుగా ఫలక్‌నామాకు వెళ్తున్నారు. ఆ సమయంలో పహాడీషరీఫ్ ప్రాంతానికి చెందిన డ్రైవర్ చీరాల శివ టిప్పర్ వాహనాన్ని అతివేగం నడిపి వెనకాల నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న నలుగురు కిందపడిపోవడంతో రుక్సానాబేగం, శిఫాబేగంలపై నుంచి టిప్పర్ టైర్లు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకోని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్థలం ఆక్రమణకు యత్నం.. కేసు నమోదు

బంజారాహిల్స్, జనవరి 17: ఖరీదైన స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించే క్రమంలో గేటు నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం.14లో నివాసం ఉంటున్న వ్యాపారి విమల్‌కుమార్ సింగ్(57) బంజారాహిల్స్ రోడ్ నం.5లోని మౌంట్ మేరు అపార్ట్‌మెంట్ పక్కన షేక్‌పేట మండలం సర్వే నం.219,220(391-ఓల్డ్)లో సయ్యద్ ఇబ్రహీం హసన్ ఖాజ్మీ అనే వ్యక్తి వద్ద నుంచి కోర్టు డిక్రీ ద్వారా 1300 గజాల స్థలాన్ని 2013లో కొనుగోలు చేశారు. అప్పటి నుంచి విమల్‌కుమార్ సింగ్ ఆదీనంలో ఉన్న ఈ స్థలంలో 611 గజాల స్థలంపై నోటరీ డాక్యుమెంట్ల ద్వారా తాను కొన్నానంటూ గత కొంతకాలంగా కెనడాలో ఉంటున్న షాకీర్ అనే వ్యక్తి వాదిస్తున్నాడు. ఏడాది కిందట స్థలంలోకి ప్రవేశించేందుకు షాకీర్ అనుచరులు ప్రయత్నించగా.. విమల్‌కుమార్ సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున స్థానికంగా నివాసం ఉంటున్న అక్బర్ అనే వ్యక్తితోపాటు సుమారు 15మంది స్థలంలోకి అక్రమంగా ప్రవేశించడంతో పాటు స్థలంలోకి వెళ్లకుండా గేటు నిర్మాణం చేస్తున్నారంటూ స్థలం యజమాని విమల్‌కుమార్ సింగ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడ పనులు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'డామిట్ కథ అడ్డం తిరిగింది..'

బంగారు బిస్కెట్లు(నకిలీ) అమ్ముతానంటూ నిందితుడి స్కెచ్

చాకచక్యంగా పోలీసులకు అప్పగించిన వ్యాపారి

నిందితుడు ఇనాముల్ హసన్

నకిలీ బంగారం బిస్కెట్లు

బంజారాహిల్స్, జనవరి 17: తన వద్ద బంగారు కడ్డీలు ఉన్నాయంటూ నమ్మించి తక్కువ ధరకు అమ్ముతానంటూ బురిడీ కొట్టించేందుకు యత్నించిన ఓ మోసగాడిని అత్యంత చాకచక్యంగా వ్యవహరించిన ఓ వ్యాపారి పోలీసులకు అప్పగించిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. టోలీచౌకి సమీపంలోని అరవిందనగర్ కాలనీలో నివాసం ఉంటున్న వ్యాపారి అబ్దుల్లా ఇబ్రహీంకు ఈనెల 6వ తేదీన రాజస్థాన్‌కు చెందిన ఇనాముల్ హసన్(30) అనే వ్యక్తి ఫోన్ చేశాడు. తన వద్ద 8 కేజీల బంగారం ఉందని, దాన్ని కేవలం రూ.2కోట్లకే అమ్ముతానంటూ చెప్పాడు. తన వద్ద అంత డబ్బు లేదని, తనకు ఫోన్ చేయొద్దని సమాధానం ఇచ్చాడు. అయినా వినకుండా పలుమార్లు ఇనాముల్ హసన్ ఫోన్లు చేస్తుండటంతో సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదే క్రమంలో గురువారం రాత్రి మరోసారి ఇనాముల్ హసన్ ఫోన్ చేశాడు. తాను హైదరాబాద్‌కు వచ్చానని, తన వద్ద ఒక కేజీ బంగారు కడ్డీలు ఉన్నాయని చెప్పాడు. దీంతో అతడిని ఎలాగైనా పోలీసులకు పట్టించాలని నిర్ణయించుకున్న అబ్దుల్లా ఇబ్రహీం అతడితో బేరం చేయసాగాడు. తాను నాణ్యత పరీక్ష చేసిన తర్వాతే కొంటానంటూ మెలికపెట్టాడు. దీంతో గురువారం రాత్రి రెండు బంగారం బిస్కెట్లు తీసుకువచ్చిన ఇనాముల్ హసన్ వాటిని పరీక్షించుకోవాలని చెప్పాడు. ముందుగా తనకు రూ.15లక్షలు చూపించాలని, నాణ్యత పరీక్ష చేసిన తర్వాత రూ.15లక్షలు ఇవ్వాలని చెప్పడంతో కొంత డబ్బును సైతం తనతోపాటు తీసుకువచ్చిన అబ్దుల్లా తన ఆఫీసులో సీసీ కెమెరాలు ఉంటాయని, ఇంటికి వెళ్లిన తర్వాత చెక్ చేసుకుని బంగారం బిస్కెట్లు కొంటానంటూ కారులో ఎక్కించుకున్నాడు. అతడిని కారులో ఎక్కించుకుని నేరుగా ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లోకి తీసుకువెళ్లి పోలీసులకు అప్పగించడంతో ఇనాముల్ హసన్ అవాక్కయ్యాడు. తప్పించుకునేందుకు ప్రయత్నించగా.. అప్పటికే అక్కడున్న పోలీసులు అతడిని పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న బిస్కెట్లు నకిలీవని, బంగారం బిస్కెట్ల పేరుతో అందిన కాడికి దోచుకుని ఉడాయించే క్రమంలో గురువారం ఉదయమే ఇనాముల్ హసన్ రాజస్థాన్ నుంచి వచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితుడిపై బీఎన్ఎస్ 318(4), రెడ్‌విత్ 62 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలింనగర్ పోలీసులు శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించిన వ్యాపారి అబ్దుల్లా ఇబ్రహీంను పోలీసులు అభినందించారు.

TELANGANA NON-GAZETTED OFFICERS MUTUALLY AIDED CO-OPERATIVE HOUSING SOCIETY LTD., HYDERABAD
Regd. No. AMC / HYD / U / 2003 - (33) / HSG / MACS
Room No.21, Bachelors Quarters, M.J.Road, Nampally, Hyderabad - 1

ఎన్నిక వాయిదా

తెలంగాణ టి ఎన్జిఓస్ గచ్చిబౌలి లి॥ మూచ్యువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సంఘం యొక్క ఎన్నిక రేపుటిది వాయిదా వేయనైనది. ఎన్నికల అధికారి ఆరోగ్య రిత్య మరియు అనుకోని సంఘటనలు దృష్ట్యా ఎన్నిక వాయిదా వేయడనైనది. తదుపరి తేదీలను సరియైన తేదిలలో తెలుపనైనది.

సం/-
అధ్యక్షుడు
TNGO'S MACHS LTD, గచ్చిబౌలి, Hyderbad.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

PEST CONTROL
★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

OLD AGE HOME
★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326937

BUSINESS OFFER
★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

PLOT FOR SALE
★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్ముబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638
★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373
★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920
★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-326615
★కమర్షియల్ Plots for సేల్: శ్రీశైలం హైవే ఫేసింగ్ @ కందుకూరు గేటెడ్ కమ్యూనిటీ Near ఫ్యూచర్ సిటీ, 4th సిటీ. Ph: 9849905169, 8008193643. NT-326643
★150 Sq.yards 4 Lakhs Near Siddipet & 150 Sq.yards 8 Lakhs at Shadnagar, Sangareddy, Shankarpally, Choutuppal, Yadagirgutta, Kadthal. 7993545328. NT-99575

FOR SALE
సిటీలో కూకట్‌పల్లి, మియాపూర్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, మోకిల్లా, Financial District చందానగర్, నానక్ రాంగూడలలో GATED COMMUNITY తో Ready to Occupy అపార్ట్‌మెంట్స్ మురియు విల్లాలు 4000, 4500, 5500, 6500, 7